
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 108 | మంగళవారం 4 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## అమెరికాలో 'అప్పాజీ'


# భగవద్గీత పారాయణం

18 దేశాల నుంచి పాల్గొన్న 10 వేల మంది భక్తులు

అమెరికా లో స్వామీజీ 50వ పర్యటనకు భారీగా జనం యువత


ప్రపంచవ్యాప్తంగా విశ్వశాంతి కోసమే

శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):**

మైసూర్ దత్త పీఠాధిపతిఅవధూత దత్తపీఠం వ్యవస్థాపకులు, పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ తమ 50వ సంవత్సర అమెరికా స్వర్ణయాత్రలో భాగంగా లోకకళ్యాణం, ప్రపంచ దేశాల విశ్వశాంతి కోసం సమూహిక సంపూర్ణ భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున అమెరికాలో శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటనకు గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున యువత చిన్నారులు విద్యార్థులు తరలిరావడం ఈ పర్యటనలో విశేషం యువతలో ఆధ్యాత్మిక చింతన పెంచడానికి స్వామీజీ చేస్తున్న కృషికి ఈ పర్యటనలో ప్రత్యేక గుర్తింపు లభించినట్లు అయింది ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు అమెరికాలో స్వామీజీ పర్యటన గురించి ముఖ్యంగా భారతదేశంలో విస్తృతంగా చర్చ జరుగుతుందియూఎస్ఏలోని టెక్సాస్ రాష్ట్రం, అలెన్ నగరంలోని క్రెడిట్ యూనియన్ ఆఫ్ టెక్సాస్ ఈవెంట్ సెంటర్ ఆడిటోరియంలో ఈ బృహత్తర కార్యక్రమం జరిగింది. 18 దేశాల నుంచి వచ్చిన భక్తులతో పాటు స్థానిక ప్రముఖులు సహా 10 వేలకు పైగా మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్వామీజీ 'ప్రేయర్స్ ఫర్ గ్లోబల్ పీస్'గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ... "మన మందరం ఎక్కడికి వెళ్లినా, ఎక్కడ నివసి స్తున్నా 'వసుధైక కుటుంబకం' అనే భావనతో - మిగతా2లో













## పీపీపీ వద్దంటున్నారు.. భోగాపురం మాదేనని అంటారు

అందరూ బాగుందని అంటుంటే మాదే క్రెడిట్ అంటారు

మాజీ సీఎం వైఎస్ జగన్‌పై సీఎం చంద్రబాబు ధ్వజం

ప్రైవేట్ రంగంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకున్నట్లు వెల్లడి



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):**

ప్రైవేట్ రంగంలో రూ.23 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో ఇప్పటికే రూ.రూ.11.37 లక్షల కోట్లు పెట్టుబడులకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. పీపీపీ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపడుతున్నాం... ఈ ప్రాజెక్టు కోసం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనికి కేంద్రం నుంచి సహకారం లభిస్తుంది. పీపీపీ ప్రాజెక్టుల ద్వారా జరిగే - మిగతా2లో

## జల్ జీవన్ పనుల వేగం పెంచాలి

అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం

పనుల నాణ్యతను పరిశీలిస్తానని వెల్లడి



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):**

లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు._ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో_ కీలక నిర్మాణాలు వేగవంతం.. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి. నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలిస్తా. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద - మిగతా2లో

## అమరావతిలో 2028 నాటికి

# నిర్మాణాలన్నీ పూర్తి

అద్భుతంగా మంత్రులు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల నివాసాలు

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్న సీఎం చంద్రబాబు

అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ

పనులు పరిశీలించిన అనంతరం మంత్రులు అనగాని, నారాయణ, సవిత వెల్లడి



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):**

తెలుగు జాతి గర్వించేలా రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారని, 2028 ఆగస్టు నాటికి మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత తెలిపారు. అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ ఆనాడు అమరావతి గ్రాఫిక్స్ అని తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసపు క్రెడిట్ ఎవ్వరికీ అక్కర్లేదని, తమ ప్రభుత్వానికి అభివద్ధి అని స్పష్టం చేశారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న మంత్రి నారా లోకేశ్ తో ఆయనకేంటి పోలికని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి పనులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, ఎస్.సవిత మంగళవారం పరిశీలించారు. తొలుత మంత్రుల నివాసాలను తరవాత సచివాలయం, - మిగతా2లో

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన బీజేపీ నేతలు

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను భారతీయ జనతా పార్టీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివ్ ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఇటీవల భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్ పాల్గొన్నారు.



## అమరావతిలో 2028 నాటికి నిర్మాణాలన్నీ పూర్తి

-మొదటిపేజీ తరువాయి

హెచ్ ఓడీ ఐకానిక్ టవర్లను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల టవర్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తయిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై మంత్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ అమరావతిలో గ్రాఫిక్స్ నిర్మాణాలంటూ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా..? అని ప్రశ్నించారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న ఉన్నత విద్యా వంతుడితో మంత్రి నారా లోకేశ్ తో ఆయనకు పోలికే లేదన్నారు. మంత్రి నారా లోకేశ్ ఎందుకు రాజీనామా చేయాలని వైసీపీనుద్దేశించి మంత్రి అనగాని ప్రశ్నించారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినందుకా... రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నందుకా..? అని నిలదీశారు. మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు. తెలుగుజాతి గర్వించేలా అమరావతి నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు చేపట్టారని మంత్రి సవిత తెలిపారు. సచివాలయం, హెచ్ ఓడీ టవర్లతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాలు అద్భుతం నిర్మిస్తున్నారన్నారు. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాసాలు పూర్తయ్యాయని, ఈ నెల 15 తేదీన జీఏడీకి అప్పగించనున్నారని తెలిపారు. 2028 నాటికి సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ తదితర ఐకానిక్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయబోతున్నామన్నారు. రాజధాని పనుల్లో ముఖ్యమైన రోడ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రజలకు అన్ని సేవలు ఒకేచోట లభించేలా సచివాలయం, హెచ్ ఓడీ కార్యాలయాలను నిర్మిస్తున్నామన్నారు. గతంలో హైటెక్ సిటీ సైబరాబాద్ ను నిర్మించిన సీఎం చంద్రబాబునాయుడు అమరావతిని కూడా పూర్తి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రి సవిత కొనియాడారు.

## పీపీపీ వద్దంటున్నారు.. భోగాపురం మాదేనని అంటారు

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణాలపై ఓనర్ షిప్ ప్రభుత్వాలదే. పీపీపీ వద్దంటున్నారు.. భోగాపురం మాదేనని అంటారు. అందరూ బాగుందని అంటున్నారు కాబట్టి... మాదే క్రెడిట్ అంటారు. అభివద్ధి జరగకూడదు కాబట్టి... పీపీపీ వద్దంటూ విమర్శలు చేస్తారు. ప్రభుత్వ సేవలు సులభతరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ సేవల లభ్యతపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. 2019--24 మధ్య కాలంలో జీతాలు కూడా సరిగా ఇవ్వలేకపోయారు. ఇప్పుడు ఠంచనుగా జీతాలు ఇస్తున్నాం. ఆదాయాలను పెంచుతున్నాం.. సంక్షేమం--అభివద్ధిని బ్యాలెన్స్ చేస్తూ పాలన చేస్తున్నాం. వచ్చే ఆదాయంతో ఇంటిని ఎలా నడుపుతారో.. అదే విధంగా ప్రభుత్వాలను నడపాల్సిన పరిస్థితి అని వెల్లడించారు.

## అమెరికాలో 'అప్పాజీ' భగవద్గీత పారాయణం..

-మొదటిపేజీ తరువాయి

ఉండాలి. ప్రతి ఒక్కరూ ఆయా దేశాల చట్టాలను గౌరవించి, చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలి. ఆశ్రయం ఇచ్చిన దేశం పట్ల కతజ్ఞతతో, సన్మార్గంలో కొనసాగాలి. ప్రపంచ శాంతి, లోకకళ్యాణం కోసం అందరూ కషి చేయాలి" అని సూచించారు. భగవద్గీతను ధర్మానికి శాశ్వతమైన స్వరంగా కీర్తించిన స్వామీజీ... "మనమందరం ఎలా జీవించాలి, ఆలోచించాలి, నడుచుకోవాలో చెప్పిన గ్రంథం భగవద్గీత. కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, మనసును ఎలా ప్రశాంతంగా ఉంచుకోవాలో తెలియజేసే మానవాళికి చెందిన సంపద ఇది" అన్నారు. ప్రతి హదయంలో ప్రేమ, మనసులో జ్ఞానం, కుటుంబాలలో ఐకమత్యం పెరగాలని, సమాజంలో ధర్మం నిలవాలని, భగవద్గీత సందేశం ద్వారా శాంతి, సేవ, కరుణ, మానవత్వం వికసించాలని ఆశీర్వదించారు. "లోకాః సమస్తాః సుఖినో భవంతు" అని ప్రార్థించిన స్వామీజీ... "గాడ్ బ్లెస్ అమెరికా, గాడ్ బ్లెస్ ఇండియా, గాడ్ బ్లెస్ వరల్డ్" అని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వెంట ట్రస్టు సభ్యులు ప్రసాద్ ఇతర సభ్యులు అమెరికాలోని స్వామీజీ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారుమైసూర్ నుంచి స్వామీజీ బృందం అమెరికాలో పర్యటిస్తుంది

## జల్ జీవన్ పనుల వేగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఇన్ టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలపై ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడంపట్ల సంతప్తి వ్యక్తం చేశారు.

# బీజేపీ కంచుకోట కూలడానికి కారణాలివే



బిహార్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. గత 3 దశాబ్దాలుగా (1995 నుంచి) భారతీయ జనతా పార్టీకి తిరుగులేని కంచుకోటగా ఉన్న పట్నాలోని బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం చేజారిపోయింది. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ భారీ విజయం సాధించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఖాళీ చేసిన ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాను ఓడించి పీకే తొలిసారిగా బిహార్ శాసనసభలో అడుగుపెడుతున్నారు. వాస్తవానికి బాంకీపూర్ బీజేపీకి సేఫెస్ట్ సీట్‌గా గుర్తింపు పొందింది. నితిన్ నబీన్ తండ్రి కిశోర్ ప్రసాద్ సిన్హా 1995 నుంచి ఈ ప్రాంతంలో పార్టీకి పునాది వేయగా, ఆయన మరణం తర్వాత 2006 నుంచి నితిన్ నబీన్ వరుసగా ఐదుసార్లు గెలిచారు. 2026లో ఆయన రాజ్యసభకు వెళ్లడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. అంతటి బలమైన స్థానంలో బీజేపీ ఓడిపోవడం ఆ పార్టీకి రాష్ట్రంలో రాజకీయంగా పెద్ద దెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

### ప్రశాంత్ కిశోర్ సంచలన విజయానికి కారణాలివే

పీకే స్వయంగా బరిలోకి దిగడం- 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ 238 సీట్లలో పోటీ చేసినా ఒక్కటి కూడా గెలవలేకపోయింది. అప్పట్లో పీకే పోటీ చేయలేదు. కానీ ఈసారి వేరొకరిని నిలబెట్టకుండా, బీజేపీకి తిరుగులేని బాంకీపూర్ స్థానంలో తానే స్వయంగా బరిలోకి దిగడం ప్రజల్లో పెద్ద చర్చకు దారితీసింది. బీజేపీ నిలబెట్టిన నీరజ్ సిన్హా కంటే పీకే అభ్యర్థిత్వమే బలంగా కనిపించింది. రాజకీయ వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వ్యక్తిగత ఇమేజ్ ఆయన గెలుపునకు కారణమైంది.

### మార్పు కోరుకున్న జనం

ఈ ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకున్న భావన స్పష్టంగా కనిపించిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బాంకీపూర్‌ను బీజేపీ కోటగా పేర్కొనడాన్ని పీకే ప్రచారంలో ప్రధాన అంశంగా వాడుకున్నారు. 'కోటను రాజకీయ పార్టీలు కాదు, ప్రజలే నిర్మిస్తారు.' అంటూ ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ఇది బీజేపీ వైఖరిపై ప్రజల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమయ్యేలా చేసింది. ఇదే సమయంలో ఈ ఉప ఎన్నికను ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి పాలనపై ప్రజాభిప్రాయ సేకరణగా ప్రశాంత్ కిశోర్ మలిచారు.

### కుల సమీకరణాల్లో మార్పు

బైపోల్‌లో కుల సమీకరణాలు తలకిందులయ్యాయి. సాధారణంగా అగ్రవర్ణ ఓటర్లు బీజేపీకి అండగా ఉంటారు. కీలక కాయస్థ సామాజికవర్గం బీజేపీకి ఓటేసినప్పటికీ, బ్రాహ్మణ (ప్రశాంత్ కిశోర్ బ్రాహ్మణ సామాజికవర్గం), ఇతర అగ్రవర్ణాల ఓట్లు ౼ాఖ వైపు మొగ్గినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ సాంప్రదాయ ముస్లిం- యాదవ్ ఓటు బ్యాంకు కూడా ఈసారి ప్రశాంత్ కిశోర్ వైపు మళ్లింది. బీజేపీని ఓడించగల సామర్థ్యం ఆయనకు ఉందని భావించి వ్యూహాత్మకంగా ఓటేశారు. ఇతర వెనుకబడిన వర్గాలు, దళిత ఓటర్లు కూడా మార్పు కోసం ప్రశాంత్ కిశోర్ వైపు నిలిచారు. విద్య, ఉద్యోగాలే ప్రచార ఆయుధం- ఇక్కడ ప్రశాంత్ కిశోర్- కులం, మతం, భావోద్వేగాల కంటే విద్య, నిరుద్యోగం, శాంతి భద్రతలు, అవినీతి నిర్మూలన, స్థానిక సమస్యల చుట్టే దృష్టి సారించారు. బీజేపీ మాత్రం నితిన్ నబీన్ పేరునే ప్రచారంలో ప్రధానంగా ఉపయోగించగా, ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ పాలన, అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టారు.

నిశ్శబ్ద ప్రచారం, మహల్లా సమావేశాలు- మిగతా పార్టీల్లా పెద్ద బహిరంగ సభల కంటే పీకే మొహల్లా సమావేశాలు (చిన్న చిన్న వీధుల్లో సమావేశాలు), పాదయాత్రల ద్వారా నేరుగా ప్రజలతో మమేకమయ్యారు. లోకల్ బీజేపీలో ఉన్న అంతర్గత విభేదాల్ని, స్థానికంగా అసంతృప్తిని తన వ్యూహాలతో అనుకూలంగా మార్చుకున్నారు.

నీట్ పేపర్ లీక్, విద్యార్థుల నిరసనలు- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ ఉదంతాలు, దానికి నిరసనగా జెన్- జీ విద్యార్థుల ఆందోళనలు కూడా ఈ ఎన్నికపై స్పష్టమైన ప్రభావం చూపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వరకు వెళ్లిన ఈ వ్యవహారంతో ఆగ్రహంతో ఉన్న యువత, విద్యార్థులు బీజేపీకి వ్యతిరేకంగా ఓటేసినట్లు పేర్కొంటున్నారు. నీట్ నిరసనల తర్వాత జరిగిన తొలి ఎన్నిక ఇదే కావడంతో ఈ ప్రభావం పడిందని భావిస్తున్నారు.

ముందస్తు ప్రచారం, బూత్ స్థాయి వ్యూహం- బీజేపీ, ఆర్జేడీ ప్రచారం ప్రారంభించడానికి 2 నెలల ముందుగానే పీకే క్షేత్రస్థాయిలో ప్రచారం మొదలుపెట్టారు. ప్రచారం ఆఖరి రోజుల్లో బీజేపీ 40 మంది స్టార్ క్యాంపెయినర్లను దించినప్పటికీ, అప్పటికే పీకే గ్రాస్ రూట్ లెవెల్‌లో వేసిన పునాదిని కదిలించలేకపోయారు.

### జన్ సురాజ్ పార్టీకి తొలి అసెంబ్లీ విజయం

2025 ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవకపోయినా, రాష్ట్ర వ్యాప్తంగా 3.4 శాతం ఓట్లు సాధించింది. కులమతాల పరంగా బలమైన ఓటు బ్యాంక్ లేకుండా పోటీ చేసిన కొత్త పార్టీకి అది చిన్న విజయంగా పరిగణించారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాయుధ దళాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కూడా పార్టీకి మంచి మద్దతు లభించినట్లు అప్పుడే సంకేతాలు కనిపించాయి. ఇప్పుడు బాంకీపూర్ ఉపఎన్నికలో తొలి అసెంబ్లీ సీటును గెలుచుకోవడం ద్వారా జన్ సురాజ్ పార్టీ రాజకీయంగా కొత్త దశలోకి అడుగుపెట్టిందని భావిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ-జేడీయూ, ఆర్జేడీ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా జన్ సురాజ్ ఎదుగుతుందా అన్న చర్చ మొదలైంది.

### బీజేపీకి హెచ్చరిక- కొత్త శకానికి నాంది

బాంకీపూర్ ఫలితం బీజేపీకి కేవలం ఒక ఉపఎన్నిక ఓటమి మాత్రమే కాదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి సొంత నియోజకవర్గాన్ని కోల్పోవడం, సామ్రాట్ చౌదరీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ప్రధాన ఎన్నికలో పరాజయం ఎదురుకావడం పార్టీకి కోలుకోలేని దెబ్బగా భావిస్తున్నారు. అగ్రవర్ణ ఓటు బ్యాంక్ శాశ్వతంగా తమకే చెందుతుందనే భావనకు ఈ ఫలితం హెచ్చరికగా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వ్యూహకర్తగా కాకుండా ప్రత్యక్ష రాజకీయ నాయకుడిగా ప్రశాంత్ కిశోర్ సాధించిన ఈ విజయం, రాబోయే రోజుల్లో బిహార్‌లో త్రిముఖ పోరుకు లేదా కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని చెబుతున్నారు.

### పోల్ స్ట్రాటజిస్ట్ నుంచి ఎమ్మెల్యే వరకు ప్రశాంత్ కిశోర్ ప్రస్థానం

ఇక ఎన్నికల వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా ఎన్నో పార్టీల్ని విజయతీరాలకు చేర్చిన ప్రశాంత్ కిశోర్ ఇప్పుడు స్వయంగా ప్రజల తీర్పుతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. తన జన్ సురాజ్ పార్టీకి తొలి విజయాన్ని అందించడమే కాకుండా, తన వ్యక్తిగత రాజకీయ ప్రయాణంలోనూ కీలక మైలురాయిని చేరుకున్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ (బెంగాల్), అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ), నితీశ్ కుమార్ (బిహార్), వైఎస్ జగన్మోహన్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), ఉద్ధవ్ ఠాక్రే (మహారాష్ట్ర), ప్రస్తుత తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వంటి నేతల ఎన్నికల విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

ఎన్నికల వ్యూహకర్తగా సాధించిన విజయాలతో పీకేను 2015లో బిహార్ సీఎంగా ఉన్న నితీశ్ కుమార్ తన సలహాదారుగా నియమించుకున్నారు. తర్వాత 2018లో జేడీయూలో చేరిన ఆయన జాతీయ ఉపాధ్యక్షుడి బాధ్యతలు చేపట్టారు. నితీశ్ ఆ సమయంలో తన రాజకీయ వారసుడిగా పీకేను తయారు చేస్తున్నారన్న ప్రచారం కూడా జరిగింది. అయితే పౌరసత్వ సవరణ చట్టంపై (జాూూ) నితీశ్ వైఖరిని బహిరంగంగా విమర్శించిన తర్వాత ఆయన్ను పార్టీ నుంచి తొలగించారు. 2021లో బెంగాల్ ఎన్నికల్లో మమతా బెనర్జీ విజయం కోసం వ్యూహాలు రచించి విజయవంతమయ్యారు. తర్వాత కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మించేందుకు పీకే ఒక ప్రణాళికను పార్టీ అధిష్ఠానానికి సమర్పించారు. అయితే ఆ చర్చలు ఫలించలేదు. దీంతో ప్రశాంత్ కిశోర్ తర్వాత పూర్తిగా బిహార్ రాజకీయాలపై దృష్టి సారించి జన్ సురాజ్ పార్టీని స్థాపించారు. తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారు. తనే గెలిచారు. బీజేపీని కోలుకోలేని దెబ్బతీశారు.

## మాజీ మంత్రి 'మండలి'కి సీఎం నివాళి

(అంకుశం, అమరావతి, ఆగస్టు 4):



మాజీమంత్రి, తెలుగు భాషా పరిరక్షకులు దివంగత మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా బుధవారం సీఎం చంద్రబాబు తన క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. జాసేవకు బాటగా మలచుకుని, ప్రతి అడుగులో ప్రజాహితాన్ని ముందుకు తీసుకువెళ్లిన ఉన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత మండలి వెంకట కృష్ణారావు అని కొనియాడారు.

## రైల్వే స్టేషన్ ఆవరణలో పేదలకు అన్నదానం !



అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 4 : పేద ప్రజలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని జనసేన పార్టీ యువ నాయకుడు సంకు అఖిల్ రాయల్ అన్నారు. ధర్మవరం పట్టణం లోనికోట వీధికి చెందిన సంకు వెంకట నారాయణ 58వ జయంతి సందర్భంగా మంగళవారం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని 100 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల్ రాయల్ మాట్లాడుతూ.. తన తండ్రి సంకు వెంకట నారాయణ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఆపన్నులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల్ రాయల్, భారత్ రాయల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంను అధిగమించేందుకు రైతులకు శాస్త్రీయ అవగాహన సదస్సు

నీటి సంరక్షణ, సమర్థవంతమైన నీటి యజమాన్య పద్ధతులు పాటిద్దాం

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వి యుగంధర్,డాక్టర్ ఈ శిరీష



అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 4 : ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణ్ దుర్గం శాస్త్రవేత్తలు డాక్టర్ వి యుగంధర్, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఈ శిరీష,కీటక శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ వింధ్య,డాక్టర్ ఎం బాంధవ్య రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా విడపనకల్ మండలంలోని కొత్తకోట,వేల్పుమడుడు, కరకముక్కల, కొట్టాలపల్లి గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం శాస్త్రవేత్తల బృందం యుగంధర్ మరియు శిరీష శాస్త్రవేత్తలు ఉరవకొండ డివిజన్ ఏడిఏ ఎస్ సత్యనారాయణ,మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో పర్యతించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, కళ్యాణదుర్గం శాస్త్రవేత్తల బృందం మొక్కజొన్న,పత్తి, కంది,వేరుశనగ,ఆముదం మరియు మిరప పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ పరిశీలన సందర్భంగా శాస్త్రవేత్తలు ఈ క్రింది అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం మరియు వాటిని ఎదుర్కొనే ముందస్తు జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.నీటి సంరక్షణ మరియు సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులు,తేమ సంరక్షణ చర్యలు మరియు సమతుల్య ఎరువుల వినియోగం లాంటి అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.పొలాలపై 13: 0:45 లీటర్ కి 5 గ్రాములు చొప్పున పిచికారి చేసుకుని పంటలు సంరక్షించుకోవాలని సూచించారు.చీడ పీడలు మరియు వ్యాధుల నుండి రక్షణలి కొరకు సమగ్ర పీడ యాజమాన్యం వ్యవసాయ సాగు విధానాలు పాటించాలన్నారు.వాతావరణ మార్పులకు అనుగుణంగా చేపట్టాల్సిన వ్యవసాయ నిర్వహణ పద్ధతులు రైతుల పొలాల పర్యటనలో శాస్త్రవేత్తలు ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి,సమస్యల తీవ్రతను బట్టి సకాలంలో నివారణ చర్యలు చేపట్టడం ద్వారా దిగుబడులను కాపాడుకోవచ్చని శాస్త్రీయ పరిష్కారాలను వివరించారు. ల "ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండి, కృషి విజ్ఞాన కేంద్రం అందించే సూచనలను క్షేత్రస్థాయిలో పాటించడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 28 ధర్మవరం లో జాబ్ మేళా!




**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 4** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, ధర్మవరం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఈరోజు విజయవాడ సచివాలయంలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంస్కృతి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28న ధర్మవరంలోని జచీదీ కళ్యాణ మండపంలో ఈ జాబ్ మేళా జరగనుంది. 90కు పైగా బహుళజాతి, ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్న ఈ మేళాలో అక్కడికక్కడే ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనంతో ఉద్యోగాలు కల్పిస్తారని మంత్రివర్యులు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు అర్హులని, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 8688466361, 9390176421, 9966682246 నంబర్లను సంప్రదించవలెను

# స్టాకింగ్ తీవ్రమైన నేరం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ పర్సన్ డా.రాయపాటి శైలజ





**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 4** నేటి సమాజంలో స్టాకింగ్ ( మహిళలపై వేధింపులు) నివారణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. శైలజ తెలిపారు. మంగళవారం ఎస్.కె.యు లోని ఇంజనీరింగ్ విభాగ సమావేశ మందిరంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళల వేధింపు పై వేధింపులు మరియు స్టాకింగ్ ( మహిళల వేధింపు ) సైబర్ స్టాకింగ్ నివారణ అంశాలపై విద్యార్థీనీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శైలజ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్ సుప్రజ , సీనియర్ ఏపీపీ ఎన్. సి. సంగీత, మానసిక నిపుణులు డా. సురేఖ, ఉమెన్ కమీషన్ సలహా దారులు సూయాజ్, ఐ సి డి ఎస్ పి డి సాజిదా బేగం , ఎస్ కే యు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర తదితరులు అలాగే పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,మహిళా పలువురు పారిశ్రామి కవేత్తలు మహిళలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ స్టాకింగ్ గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా స్టాకింగ్ అంటే ఎవరి ఇష్టానికి వ్యతిరేకంగా అయినా, వారిని నిరంతరం వెంబడించడం, గమనించడం, లేదా వారి ప్రమేయం లేకుండా వారి వ్యక్తిగత జీవితంలోకి చొరబడడానికి ప్రయత్నిం చడాన్ని స్టాకింగ్ అంటారని ఇది చట్టరీత్యా ఒక తీవ్రమైన నేరం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పిటిసి ప్రిన్సిపల్ సుప్రజ ఐ పి ఎస్ వివిధ కేస్ స్టడీ లను వివరించారు. వివాహిత మహిళలు కూడా స్టాకింగ్ గురవుతున్నారని పేర్కొన్నారు. కొన్నిసార్లు ఈ వేధింపుల కారణంగా కుటుంబాలు విచ్ఛిన్నమవడం తీవ్ర మానసిక ఒత్తిడికి గురి కావడం ఆత్మహత్యలకు కూడా దారి తీసిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. అలాగే న్యాయవాదులు టాకింగ్ సంబంధించిన చట్టాలు ఫిర్యాదు చేస్తే అమలయ్య విధానాన్ని సీనియర్ ఏపీపీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే డా . సురేఖ సైకియాట్రిస్ట్ మాట్లాడుతూ బాధితుల్లో ఏర్పడే మానసిక ప్రభావాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థిని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ ను కలిసి తన అనుభవాన్ని పంచు కుంటూ ట్రోమటై జ్ అయ్యానని చెప్పడం కార్యక్రమంలో అందర్నీ ఆలోచింపజేసింది. చివరిగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ కార్యక్రమంలో సందేశమిస్తూ డిప్రెషన్, ఆందోళన భయం వంటి మానసిక సమస్యలకు దారి తీసే స్టాకింగ్ ను చిన్న విషయంగా తీసుకోకుండా ప్రారంభ దశలోనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు యువతలో అవగాహన పెంపొందించడం ద్వారానే ఇలాంటి నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చునని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి అనేక కార్యక్రమాలను రూపొందించి ప్రత్యేకంగా కార్యాచరణ కార్యక్రమాలు చేపట్టి క్షేత్రస్థాయిలో మహిళల భద్రత కోసం అవగాహన సదస్సులతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై చర్చించారు. అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాకింగ్ మరియు సైబర్ స్టాకింగ్ నివారణ పై అవగాహన కల్పించారు.

# పారదర్శకత, నాణ్యమైన సేవలే లక్ష్యంగా విద్యుత్ శాఖ పనిచేయాలి

## విద్యుత్ శాఖ సమగ్ర సమీక్ష లో చైర్మన్ వేగుళ్ళ

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 04:** రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ కృషి చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. వెలగపూడిలోని అసెంబ్లీ ప్రాంగణంలోని కమిటీ హాల్-1లో విద్యుత్ శాఖ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశానికి ఛైర్మన్ వేగుళ్ల అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వేగుళ్ళ బడ్జెట్ కేటాయింపుల నుంచి ప్రాజెక్టుల అమలు వరకు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు.విద్యుత్ శాఖకు కేటాయించిన ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వేగుళ్ళ సూచించారు. శాఖాపరంగా జరుగుతున్న వ్యయం, అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా



కొనసాగుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల విస్తరణ, వాటికి సంబంధించిన నిధుల వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు, గృహ వినియోగదారులు, పరిశ్రమలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ప్రసరణ, పంపిణీ నష్టాలను తగ్గించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, భవిష్యత్ కార్యాచరణ, నిధుల వినియోగానికి సంబంధించిన సమగ్ర నివేదికలను అధికారులు కమిటీ ముందు సమర్పించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు కమిటీ సభ్యులు చేసినట్లు సమాచారం. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్సీ సూర్యనారా యణరాజు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎండీ ఎస్. నాగలక్ష్మి (ఐఎఎస్), అదనపు కార్యదర్శి పీ.వి. కిషోర్ కుమార్, డిప్యూటీ సెక్రటరీ జి. శ్రీనివాసరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండలానికి వచ్చిన సందర్భంగా రోడ్డు మరమ్మతులకు కొరకు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఐ కమ్యూనిస్టు పార్టీ నాయకులు...



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 4** సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి గ్రామాలకు పోవు రోడ్లు మరమ్మత్తులు చేయండి, అని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మండల కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ. పుట్లూరు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే మెయిన్ రోడ్లన్నీ గుంతల మయమైనాయి, కడవకల్లు నుంచి పుట్లూరుకు వచ్చే రోడ్డు పూర్తిగా గుంతల మయమై చిన్నపాటి వర్షం వచ్చిన గుంతల నిండా నీళ్లు పట్టుకుని రోడ్డు కనిపించకుండా కుంటల వలే తయారవుతున్నది, ఈ రోడ్ లో చాలామంది గుంతల లో బైకులు జారి అనేకమంది ప్రమాదాలు గురి అయ్యి కాళ్లు చేతులు విరగడం కూడా జరిగినాయి, అలాగే సాలివేముల నుంచి పుట్లూరుకు వచ్చే రోడ్డు కూడా గుంతల మయం అయినాయి, అలాగే తక్కల్లపల్లి, ఎస్ .గూడూరు రోడ్డు కూడా గుంతల మయం అయ్యి ఆ రోడ్డుల్లో అనేకమంది రోడ్డుప్రమాదాలకు గురి అవుతున్నారు . కావున వెంటనే పుట్లూరు మండలం కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు పోవు రోడ్లన్నీ మరమ్మత్తులు చేయాలి, అలాగే మండలంలోని దళిత కాలనీలలో మౌలిక వసతులు, సైడ్ కాలవలు , వీధిలైట్లు, త్రాగు నీరు ఏర్పాటు చేయాలని అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైనది. తక్కల్లపల్లి ఎస్సీ కాలనీలో మరీ దారుణం, ఈ కాలనీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా కూడా పరిష్కారం కాలేదు. కావున తమరు స్పందించి పై సమస్యలను పరిష్కరించాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాం. పాల్గొన్నవారు,డి పి హెచ్ ఎస్ మండల కార్యదర్శి, రాఘవేంద్ర, గౌరవ అధ్యక్షులు, దేవరాజు, రాజు, ఓబుల్ పతి, నారాయణ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి భూసమీకరణ పథకం జీవోలు పై చర్చించిన సబార్డినేట్ కమిటీ చైర్మన్ తోట



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 04:** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణాభివృద్ధి శాఖ చెందిన విషయాలు టి ఆర్ డి ఏ అడిషనల్ కమిషనర్ మీటింగ్ లో పాల్గొని రాష్ట్ర సబార్డినేట్ చైర్మన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర భూసమీకరణ పథకం (ఎల్ పి ఎస్ )కు సంబంధించిన వివిధ జీవోలను కమిటీ సభ్యులతో కలసి ఫైనల్ చేశారు. ఈ సమావేశం లో సబార్డినేట్ కమిటీ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, గాలి భాను ప్రకాష్, ఏఎస్ విశ్వనాథం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. జి.ఓ.ఎం.ఎస్.నెం. 43 (09.03.2015), ఎల్‌పీఎస్ ప్యాకేజీ, రిటర్నబుల్ ఫ్లాట్లు, వార్షిక కౌలు, సామాజిక ప్రయోజనాలు, జరీబు భూముల వర్గీకరణ, రైతు రుణ మాఫీ, భూమి లేని పేదల పెన్షన్ పెంపు, ఫ్లాట్ల కేటాయింపు విధానం వంటి అంశాలపై జారీ చేసిన జీవోలను సమీక్షించి ఖరారు చేశారు. అప్పటి నుంచి ఇటీవలి సవరణల వరకు (జి.ఓ.ఎం.ఎస్.నెం.92, 20.09.2024 వంటివి) అన్నీ ఈ చర్చల్లో భాగమయ్యాయి. ప్రధానం గా మెట్ట భూములకు 1,000 చ.గజాల నివాస , 250 చ.గజాల వాణిజ్య స్థలం,జరీబు భూములకు 1,000 , 450 చ.గజాలు. 10 సంవత్సరాల వార్షిక కౌలు (మెట్టకు రూ 30,000, జరీబుకు రూ 50,000)తో పాటు వార్షిక పెంపు.ఒక కుటుంబానికి రూ 1.50 లక్షల వరకు రుణ మాఫీ (పంట రకం లేకుండా), భూమి లేని కుటుంబాలకు పెన్షన్ (ప్రారంభంలో రూ 2,500; ఇప్పుడు రూ 5,000) లాటరీ లేదా పారదర్శక పద్ధతిలో రిటర్నబుల్ ఫ్లాట్ల కేటాయింపు అంశాలు చర్చించారు.గన్నవరం విమానాశ్రయ విస్తరణ కోసం ప్రత్యేక ఎల్ పి ఎస్ నిబంధనలు ఈ నిర్ణయాలు రైతుల అభ్యర్థనలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, సంప్రదింపుల ఆధారంగా తీసుకున్నట్లు స్పష్టం చేశారు. అమరావతి ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడం, భూయజమానులకు సమాన ప్రయోజనాలు అందించడం లక్ష్యంగా ఈ జీవోలు ఖరారు చేశారు.

## ఎల్ నినో దాటికి తక్కువ నీటితోనే ఎక్కువ చేపల పెంపకం: మత్స్య అభివృద్ధి అధికారి హెచ్.ఎస్. అసిఫ్

**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 4** 2026-27 సంవత్సరంలో ఎల్ నినో ప్రభావంతో నీటి వనరులు తగ్గే అవకాశం ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటిని బట్టి త్వరగా పెరిగే చేప పిల్లలను వేసుకోవాలని అనంతపురం మత్స్య అభివృద్ధి అధికారి హెచ్.ఎస్. అసిఫ్ సూచించారు. రాప్తాడులో మంగళవారం రాప్తాడు విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ (ఇంచార్జ్) బి.కామాక్షితో కలిసి మత్స్యకారులకు నిర్వహించిన అవగాహన కల్పించారు. ?తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఇచ్చే ఆధునిక సాంకేతికతను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డ్ పి.ఎం.ఎస్.ఎస్.వై పథకాలు, నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫామ్, ఈ-శ్రమ్ పోర్టల్ రిజిస్ట్రేషన్ల వల్ల కలిగే ప్రయోజనాలను మత్స్యకారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు జూటూరు



రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మాదయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గోరకల్లు రిజర్వాయర్‌కు గండి పడితే ప్రభుత్వం రిజర్వాయర్లను గాలికి వదిలేసింది

మాజీమంత్రి సాకే శైలజనాథ్...



**అంకుశం న్యూస్, నంద్యాల, ఆగస్టు : 4** రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణ కోసం వైఎస్ఆర్సిపి పోరు బాట చేపట్టి, రాయలసీమ ఎత్తిపోతల పథకం ఈరోజు ( మంగళవారం) గోరుకల్లు, అవకు రిజర్వాయర్లను వైయస్సార్ సిపి నేతలు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీమంత్రి సాకే శైలజానాథ్, అనంతపురం పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలు పరిశీలించారు, రాయలసీమ నీటి హక్కులను పరిరక్షించడం ముఖ్యంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం ( ఆర్ ఎల్ ఐ పి) నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి పోరుబాట పట్టింది. వైఎస్ఆర్సిపి నాయకులు సాకే శైలజనాథ్ మాట్లాడుతూ.గోరకల్లు రిజర్వాయర్ కు గండి పడితే ప్రభుత్వం ఏం చేస్తుందని టిడిపి అధికారంలోకి వచ్చాక రిజర్వాయర్లను గాలికి వదిలేశారు అని. చంద్రబాబు వస్తే కరువేనని వర్షాలు పడే అవకాశం ఉండదని. ప్రాజెక్టులకు నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చంద్రబాబుకు రైతుల పక్షాన పోరాడిన చరిత్ర లేదని రాయలసీమ లిఫ్టును తెలంగాణ కు తాకట్టు పెట్టారని శైలజానాథ్ చంద్రబాబుపై మండిపడ్డారు.

## పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య

-- జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఘనంగా... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ ఫౌండేషన్ డే వేడుకలు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 4** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని పోలీస్ అధికారులపోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ ఫౌండేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జగదీష్ పాల్గొని ప్రసంగించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సైకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో అయితే మంచిగా నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలుంటుందన్నారు. చదువులతో పాటు పిల్లలకు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదువుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఇటు ఉపాధ్యాయులు... అటు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దాతలు, డిస్కవరీ అనిల్ కుమార్ రెడ్డి నిసిబ్బందిని ఎస్పీ జగదీష్ సన్మానించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, డిస్కవరి అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్, ఆర్ ఐ లు పవన్ కుమార్ , రాముడు, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

## విధులకు డుమ్మా - కార్యాలయశీ మూత ?

11:30 కే కార్యాలయం మూసివేత-ప్రజలు ఇబ్బందులు




**అంకుశం బత్తలపల్లి ఆగస్టు 4 :** ప్రభుత్వశీ - ప్రజలకు వారధిగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా బాధ్యతగా చూడాల్సిన ఉద్యోగులు సచివాలయ కార్యాలయానికి తలుపులు వేసి విధుల కు డుమ్మా కొడుతున్న వైనం మండల కేంద్రమైన బత్తలపల్లి గ్రామ సచివాలయం 1 జరిగింది. మంగళ వారం ఉదయం ఉద్యోగులు హాజరు నమోదు చేసుకొని 11:30 గంటలకు కార్యాలయానికి తలుపులు వేసి బయటకు వెళ్లిపోయారు. దీంతో తల్లికి వందనం, సర్టిఫికెట్లు వంటి పనులు కోసం వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి ఉండి నిరాశతో వెను దిరిగారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి సచివాలయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తప్పనిసరిగా ఉద్యోగులు పనిచేయాలి. అయితే సిబ్బంది ఇలా బాధ్యతారహితంగా వ్యవహరించడం పై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తరుసుగా ఈ విధంగానే ఉద్యోగులు నిర్లక్ష్యంగా గైరాజరవు తున్నట్లు ప్రజల నుంచి పలు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం: అంగన్వాడీ టీచర్లు



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 4** బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రు పాలు మొదటి టీకాతో సమానమని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సావిత్రి, భారతి, ముత్యాలమ్మ తెలిపారు. మండలంలోని రాప్తాడు-4 అంగన్వాడీ కేంద్రంలో "ప్రపంచ తల్లిపాల వారోత్సవాల" సందర్భంగా రాప్తాడులో మంగళవారం గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులతో అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన గంట లోపే ముర్రుపాలు తాగించాలని, ఇది బిడ్డకు సంపూర్ణ ఆహారమని పేర్కొన్నారు. ఆరు నెలల వరకు ఏ ఇతర పాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ నివారించవచ్చని, బిడ్డ ఎదుగుదలతో పాటు తల్లికి-బిడ్డకు చక్కటి అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు బాలామృతం, పాలు, గుడ్డు, ఇంట్లో వండే ఆకుకూరల గుజ్జును అదనపు ఆహారంగా ఇవ్వాలని సూచించారు. బయటి జంక్ ఫుడ్స్, చాక్లెట్లకు బదులుగా పౌష్టికాహారం అందించాలని కోరారు.

# వెంకటకృష్ణారావు ఆశయాలు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి





## జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 4:-** శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారి ఆశయాలు, సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మండలి వెంకటకృష్ణా రావు గారి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ....మండలి వెంకటకృష్ణ రావు గారు 1926 ఆగస్టు 4న కృష్ణాజిల్లా పల్లెవాడ గ్రామంలో జన్మించారన్నారు. చిన్ననాటి నుంచే గాంధీజీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి నిజాయితీ సేవాభావంతో ప్రజా జీవితంలో అడుగుపెట్టారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనంతరం ప్రజాసేవనే తన జీవిత లక్ష్యంగా మార్చుకున్నారు. 1957లో లోక్ సభ సభ్యుడిగా 1972లో అవనిగడ్డ నియోజకవర్గం నుండి ఏకగ్రీవంగా శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. రాష్ట్ర మంత్రిగా, విద్య సాంస్కృతిక సాంఘిక సంక్షేమ, మత్స్య శాఖ వంటి కీలక శాఖలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజల సంక్షేమానికి విశేష సేవలు అందించారు. దివిసీమ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి వేలాది ఎకరాల బంజరు భూములను పేదలకు పంపిణీ చేయడం రైతులు మత్స్యకారులు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేయడం ఆయన ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమన్నారు. తెలుగు భాషా సంస్కృతులు అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమైనది 1975లో హైదరాబాదులో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి ప్రపంచ తెలుగు ప్రజలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చారు. అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి తొలి అధ్యక్షుడిగా సేవలందించి తెలుగు భాషకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. విద్యాశాఖ మంత్రిగా విద్యాసంస్కరణలు చేపట్టి ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురుపూజోత్సవముగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించారు. బాలల ప్రతిభను వెలికితీయడానికి ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ స్థాపనకు కూడా కృషి చేశారు. మండలి వెంకటకృష్ణా రావు గారి వ్యక్తిత్వం ఎంతో ఆదర్శప్రాయమైనది నిరాడంబర జీవితం నిజాయితీ మానవతా దృక్పథం గాంధేయ విలువల పట్ల అచంచల విశ్వాసం ఆయన జీవితాన్ని మహోన్నతంగా నిలిపాయి. బాధలో ఉన్న వారిని మనమే ముందుగా వెళ్లి ఓదార్చలి అనే ఆయన సందేశం నేటికీ మనందరికీ మార్గదర్శకం ఆయన శత జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, జిల్లా టూరిజం అధికారి రమణారెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే ఏడి కనక ప్రసాద్ రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రినారా లోకేష్ తో మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి భేటీ



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 4 :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ను టీడీపీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారులి. ఈ సందర్భంగా సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో శింగన మల నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతంపై ఇరువురు చర్చించారు. అనంతరం శింగనమల నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, కార్యకర్తలా అభిప్రాయాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అంశాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ, పదవులు రాలేదనే కారణంతో ఏ కార్యకర్తా నిరాశ చెందాల్సిన అవసరం లేదని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన సమయంలో సముచిత గుర్తింపు, బాధ్యతలు తప్పకుండా కల్పిస్తామని భరోసా ఇచ్చినట్లు లికాటప్పగారి రామలింగారెడ్డి వెల్లడించారు. శింగనమల నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కావడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని లోకేష్ సూచించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా జరిగిన ఈ భేటీ సానుకూల వాతావరణంలో సాగిందని కాటప్పగారి రామలింగారెడ్డి లి తెలిపారు.

# పెరవలిలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి -- సంక్షేమ పాలనపై విస్తృత ప్రచారం

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలతో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ నాయకులు



**శింగనమల అంకుశం న్యూస్ ఆగస్టు 4** మండలంలోని పెరవలి గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో ముంత నరేష్ క్లస్టర్ -3 పరిధిలోని 92, 93 బూత్ లలో చేసిన కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పపథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. పారదర్శక పాలనతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలియజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఈశ్వర్ రెడ్డి, దేగల కృష్ణమూర్తి, గుర్రం లక్ష్మీనారాయణ, మాజీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, ఉల్లికల్లు రంగారెడ్డి, శాలినిదొర, మాసుల చంద్రమోహన్, బీసీ నాగేంద్ర, చంద్రరాయుడు, సి.వెంకటేశు, విశ్వనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి, వెంకటరాముడు, కొయ్యగూర పెద్దన్న, మాజీ సర్పంచ్ రాజు, అట్టే రామాంజనేయులు, మోహన్ నాయుడు, ఓబులేసు యూనిట్ ఇన్చార్యులు బూత్ ఇంచార్జు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి బి ఎస్ మక్బూల్ అహ్మద్




**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:4:** మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలు,అక్రమాలపై విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వైఎస్సార్సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.యస్. మక్బూల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బి.యస్. మక్బూల్ గారు మాట్లాడుతూ డీఎస్సీ--2025 నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలు,అవకతవకలపై నిష్పక్షపాతం గా సీబీఐ విచారణ జరిపించాలని,ఈ నియామక ప్రక్రియలో చోటుచేసు కున్న అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని,అదేవిధంగా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను, వెంటనే విడుదల చేయాలని,ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని వైస్సార్సీపీ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటలో గోల్డ్ మెడల్ వచ్చినవాళ్ళకి కాకుండా టీడీపీ సానుభూతి పరులకి ఉద్యోగాలు ఇవ్వడం కూటమి ప్రభుత్వంకే చెల్లు అని తెలియజేశారు.ఫీజు రియంబర్స్మెంట్ రెండు సంవత్సరాలైనా విడుదల చేయకపోవడంతో కాలేజ్ యాజమాన్యలు సర్టిఫికెట్స్ హోల్డ్ చేశారు.గత ప్రభుత్వంలో విద్య దీవేనా,విద్య వసతి ద్వారా పిల్లలకి ఎటువంటి లోటుపట్లు లేకుండా ఎప్పటికి అప్పుడు తల్లి అకౌంట్స్ లో వేసేవాళ్ళు,కరోనా కష్టకాలంలో కుడా వేశారు.గత ప్రభుత్వంలో అటువంటిది కూటమి ప్రభుత్వం వచ్చిన 2 సంవత్సరాలు అయ్యిన ఇంతవరకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చెయ్యలేదు.నాడు నేడు ద్వారా స్కూల్స్ ని కార్పొరేట్ పాఠశాలలకి దిటుగా ప్రభుత్వ స్కూల్స్ ని రూపుదిద్దినారు,నిరుద్యోగ భృతి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నెలకి 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు అవ్వుతున్నా ఇంతవరకు ఊసే లేదని,ఉద్యోగ నియామకాలు,విద్యార్థుల సంక్షేమ పథకాలు, యువతకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలి. ప్రజల సందేహాలకు సమాధానం ఇవ్వాలని,విద్యార్థుల భవిష్యత్తుతో,నిరుద్యోగ యువత ఆశలతో ఎలాంటి రాజీ ఉండకూడదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి,పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని మక్బూల్ అహ్మద్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# డీఎస్సీ స్కాంకు బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలి శ్రీమతి ఉషశ్రీ చరణ్



**అంకుశం న్యూస్,పెనుకొండ,ఆగస్టు:4:** మాజీ మంత్రివర్యులు,శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు,ఉషశ్రీ చరణ్ పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో నిరుద్యోగులు, యువత,పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ--2025 స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలనీ,లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలని,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాసి,సూపర్ సిక్స్ హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు ?3,000 నిరుద్యోగ భృతి అందించాలని,ఆగస్టు 6 నుంచి 9వ తేదీ వరకు నియోజకవర్గ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించబడతాయని, ఆగస్టు 10వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో డీఎస్సీ బాధితులకు అండగా,నారా లోకేష్ రాజీనామా కోరుతూ, విద్యార్థులకు మద్దతుగా యువత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత, విద్యార్థి సంఘాల ప్రతినిధులు,పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, డీఎస్సీ--2025 పేరిట నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలని,అందుకు బాధ్యత వహిస్తూ నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, వారి తల్లిదండ్రులు, ప్రజానీకం డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.అలాగే, కేంద్రంలో నీట్ పేపర్ లీకేజీ ఘటనలో బాధ్యత వహించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసిన విధంగానే, రాష్ట్రంలో డీఎస్సీ స్కాంపై బాధ్యత వహిస్తూ నారా లోకేష్ కూడా తక్షణమే రాజీనామా చేయాలని సమావేశంలో ముక్తకంఠంతో డిమాండ్ చేయడం జరిగింది.

# ఏపీ చెస్ క్వీన్గా విజయవాడ అమ్మాయి శర్వాణి

## 7కు 7 పర్ఫెక్ట్ స్కోర్తో ఏపీ జూనియర్ బాలికల చెస్ టైటిల్.. జాతీయ పోటీలకు అర్హత



**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధివిజయవాడ : ఆగస్టు 4** విజయవాడకు చెందిన యువ చెస్ క్రీడాకారిణి, ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన సీహెచ్ శర్వాణి ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్షిప్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర ఛాంపియన్గా నిలిచింది. ఆగస్టు 1, 2 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె ఏడు రౌండ్లలో ఏడు విజయాలు సాధించి 7/7 పర్ఫెక్ట్ స్కోర్తో టైటిల్ను కైవసం చేసుకుంది.ఈ విజయంతో శర్వాణి ఈ ఏడాది అక్టోబర్ 27 నుంచి నవంబర్ 4 వరకు పశ్చిమ బెంగాల్లో జరిగే జాతీయ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్షిప్లో ఆంధ్రప్రదేశ్కు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుంది.శర్వాణి విజయాన్ని పురస్కరించుకుని మంగళవారం విజయవాడ న్యూ ఆర్టీసీ కాలనీలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్రావు యువ ఛాంపియన్ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శర్వాణి క్రమశిక్షణ, అంకితభావం, కృషి ఇతర యువ క్రీడాకారులకు ఆదర్శమని కొనియాడారు. జాతీయ ఛాంపియన్షిప్లోనూ ప్రతిభ చాటుకొని ఆంధ్రప్రదేశ్కు మరిన్ని కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ రూ.5,000 నగదు బహుమతిని అందజేసి జాతీయ పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వీఆర్ బొబ్బా అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ శర్వాణి సాధించిన విజయం రాష్ట్ర చెస్ క్రీడకు గర్వకారణమని పేర్కొంటూ, జాతీయ స్థాయిలో కూడా ఇదే జోష్ కొనసాగించాలని ఆకాంక్షించారు. శర్వాణి విజయానికి కృషి చేసిన కోచ్లు బండారు మహాలక్ష్మి, బండి పూజితలను కూడా ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని సార్వాణికి అభినందనలు తెలియజేసి జాతీయ పోటీల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# కదిరి నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:4:** బెంగళూరులో ఆగస్టు రెండు న సీఎంఏ గ్రాండ్ కన్వెన్షన్ వేదికగా జపాన్ కరాటే షోటోకాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కదిరికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ అక్బర్ అలీ శిక్షణలోని విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు.ఈ జాతీయ స్థాయి కరాటే పోటీలలో కతాస్ విభాగాల్లో బ్లాక్ బెల్ట్ విభాగంలో హానిక రాయల్ కోలా గోల్డ్ మెడల్ సాధించగా ఆరెంజ్ బెల్ట్ విభాగంలో మొహమ్మద్ కైఫ్ గోల్డ్ మెడల్ సాధించగా వైట్ బిల్ట్ విభాగంలో తన్వీర్ రాయల్ కోలా గోల్డ్ మెడల్ సాధించారు.వీరికి కదిరి నారాయణ స్కూల్ ఏజీఎం సర్ఫరాజ్ ఖాన్ అకాడమిక్ డీన్ విష్ణు,ఏవో జక్రియ చేతుల మీదుగా మెడల్స్ ని ధ్రువీకరణ పత్రాలని అందజేశారు.నారాయణ స్కూల్లో అభినంద సభ ఏర్పాటు చేసి కదిరి నారాయణ స్కూల్ ఏజీఎం సర్ఫరాజ్ ఖాన్ మాట్లాడుతూ , "కరాటే అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు,అది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,ఆత్మరక్షణ,శారీరక దృఢత్వం,మానసిక స్థైర్యాన్ని పెంపొందించే గొప్ప విద్య.చిన్న వయస్సు నుంచే కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, ధైర్యం,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి.నేటి సమాజంలో ప్రతి విద్యార్థి కరాటే వంటి ఆత్మరక్షణ విద్యను తప్పనిసరిగా అభ్యసించాలి.భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందాలని కోరారు.అలాగే శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీని నారాయణ స్కూల్ యాజమాన్యం అభినందించారు.

# బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి ఆగస్టు 4:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లోమంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని ఆకస్మికంగా సందర్శించారు.కాలనీలోని గృహ నిర్మాణ పురోగతిని పర్యవేక్షించిన ఆయన, అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. లేఅవుట్ సమగ్ర వివరాలతో ఫార్మాట్ సిద్ధం చేయాలి.సందర్శనలో భాగంగా కలెక్టర్ గారు లేఅవుట్ వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఆన్లైన్ డేటా ఆధారంగా బేస్మెంట్ లెవెల్ నుండి ఇల్లు పూర్తయ్యే స్థాయి వరకు ఉన్న గృహాల పూర్తి సమాచారాన్ని, లబ్ధిదారుల వివరాలను ఒక ప్రత్యేక ఫార్మాట్లో రూపొందించి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆగిపోయిన గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలివివిధ కారణాల వల్ల నిర్మాణం నిలిచిపోయిన ఇళ్లను గుర్తించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ అధికారి వెంకటనారాయణ , డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐజుజు), తహసీల్దార్ సంహిత , మున్సిపల్ అధికారులు మరియు హౌసింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.